www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 103 | ఆదివారం | 09, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## బిసి రిజర్వేషన్లు ఖరారైతే.. ఇక 'స్థానిక' సమరమే

**నోటిఫికేషన్ జారీకి ఎన్నికల కమిషన్ సిద్ధం**

**మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు, 21 నుంచి టెన్త్ పరీక్షలు**

**పరీక్షలకు ముందు ప్రక్రియపూర్తయ్యేనా?**

**ఆలస్యమైతే ఏప్రిల్‌లోనే ఎన్నికలు**



హైదరాబాద్(వార్త వేదిక సూర్యా): రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లు ఖరారైన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్నది. బిసి రిజర్వేషన్లకు సంబంధించి ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు సమాచారం. ఆ నివేదికపై చర్చించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్ల కోటానపు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయనున్నది. అనంతరం రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికల తేదీలపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఇసి)కి ప్రభుత్వం తర నిర్ణయం తెలియజేయనున్నది. అయితే రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రభుత్వ తన నిర్ణయాన్ని తెలియజేసిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేలా ఎస్ఇసి సిద్ధంగా ఉన్నది. రాష్ట్రంలో మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుంటే పరీక్షలకు ముందే నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నది.

# కూలిన 'కేజ్రీ'వాల్

**ఆప్‌ను ఊడ్చేసిన కమలం - 48 సీట్లతో అధికారంలోకి బిజెపి**

- ఆప్ అధినేత కేజ్రీవాల్ హ్యాట్రిక్ ఆశలు గల్లంతు
- 22 స్థానాలతో సరిపెట్టుకున్న ఆప్
- ఉనికి చాటుకోని కాంగ్రెస్
- వరుసగా మూడోసారి సున్నాకే పరిమితం
- కేజ్రీవాల్, సిసోడియా సహా ఆప్ మహామహుల ఓటమి
- బొటాబొటీ మెజారిటీతో గట్టెక్కిన సిఎం ఆతిశీ
- సిఎం రేసులో ముందున్న పర్వేశ్‌వర్మ
- అవినీతి ఆరోపణలు, తాగునీటి కొరత, యమున వివాదం, శీశ్‌మహల్ అంశాలే ఆప్ ఓటమిలో కీలక పాత్ర
- ఢిల్లీ ప్రజల తీర్పును శిరసావహిస్తా
- ఓడినా ప్రజల్లోనే ఉంటాకేజ్రీవాల్ స్పష్టీకరణ
- 27 ఏళ్ల తరువాత హస్తినలో అధికారం అందుకుంటున్న బిజెపి



న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం విజయదుందుభి మో గించింది. హ్యాట్రిక్ విజయం సాధించి మరోసారి గద్దెనెక్కాలని గం పెడాశలు పెట్టుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి భారతీయ జనతా పార్టీ ఈసారి గండికొట్టింది. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత హస్తి న పీఠంపై బిజెపి పాగా వేసింది. దీంతో దేశవ్యాప్తంగా బిజెపి శ్రేణు లు టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబురాల్లో మునిగిపోయాయి. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీలో 48 స్థానాలను కాషాయ పార్టీ కైవసం చేసుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. ఇ క కాంగ్రెస్ సున్నా సీట్లకే పరిమితమైంది. ఆప్ జాతీయ కన్వీనర్, ఢి ల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్ ఓటమి పాలు కావడం ఆ పార్టీకి అతి పెద్ద దెబ్బ. న్యూఢిల్లీ స్థానం నుంచి బరిలో దిగిన ఆయనపై బిజెపికి చెందిన పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ 4,089 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

ఈయన మాజీ సిఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. ఇక మరో కీలక నాయకుడు, ఢిల్లీలో విద్యారంగాన్ని గాడిన పెట్టిన వాడిగా పేరున్న మాజీ మంత్రి మనీష్ సిసోడియాను సైతం ఓటర్లు ఓటమిబాట పట్టించారు. 675 ఓట్ల తేడాతో బిజెపికి చెందిన తర్వీందర్ సింగ్ చేతిలో ఆయన ఓడిపోయారు. అదే పార్టీకి చెందిన మరో ఇద్దరు కీలక నేతలు సోమ్‌నాథ్ భారతి, సౌరభ్ భరద్వాజ్ సైతం పరాజయం పాలయ్యారు. ముగ్గురు మంత్రులు ఆప్ పరువు కాపాడారు. గోపాల్ రాయ్(బాబర్‌పూర్), ముఖేష్ అహ్లావత్ (సుల్తాన్‌పూర్ మజ్రా), ఇమ్రాన్ హుస్సేన్(బల్లిమరాన్) విజయం సాధించారు. ఇక ప్రస్తుత సిఎం ఆతిశీతో విజయం ఆఖరి క్షణం వరకు దోబూచులాడింది. కల్కాజీ స్థానం నుంచి బరిలో దిగిన ఆమె బిజెపి కీలక నేత రమేష్ బిదూరీని ఓడించి తిరిగి అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు. బిజెపికి చెందిన రేఖా గుప్తా షాలిమార్ భాగ్ నుంచి ఆప్‌కు చెందిన మణీందర్ సింగ్‌పై 29వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాగా, 15 ఏళ్ల పాటు షీలాదీక్షిత్ నాయకత్వంలో ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ పార్టీకి ఇది వరుసగా మూడో ఓటమి కావడం విశేషం. ఢిల్లీలో ఈ సారి ఆ పార్టీ ఉనికి లేకుండా పోవడంతో కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిర్వేదంలో కూరుకుపోయాయి. ఇక మొదటి నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత ఉత్కంఠగా సాగింది. అత్యధిక స్థానాల్లో అభ్యర్థుల నడుమ పోరు నువ్వా నేనా అన్నరీతిలో సాగింది. కొన్ని స్థానాల్లో గెలిచిన, ఓడిన అభ్యర్థులకు నడుమ ఓట్ల తేడా వందల సంఖ్యలోనే ఉండటం గమనార్హం. మూడు సార్లు సిఎంగా చేసిన దివంగత షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ కేవలం 4వేల ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితమయ్యారు. మరోవైపు ఢిల్లీలో విజయంపై ప్రధాని మోడీ 'ఎక్స్'లో స్పందించారు. అభివృద్ధి, సుపరిపాలన నినాదాలకు ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని అన్నారు.

### సిఎం పీఠం ఎవరిని వరించేనో..?

కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేజ్ వర్మ వెంటనే హోంమంత్రి అమిత్ షాను కలిశారు. అంతకుముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు సంబరాలకు ఇది మంచి సమయం, ముఖ్యమంత్రి ఎవరన్నది కాదన్నారు. సిఎం రేసులో ఈయన ముందున్నట్లు ప్రచారం సాగుతోంది. అదే సమయంలో మహిళా సిఎం ప్రతిపాదన వస్తే దివంగత నాయకురాలు సుష్మాస్వరాజ్ కుమార్తె బన్సూరీ స్వరాజ్, మాజీ ఎంపి స్మృతి ఇరానీ పేర్లు తెరపైకి వస్తున్నాయి. బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేశ్, పార్టీ జాతీయ కార్యదర్శి దుశ్యంత్ గౌతమ్, ఎంపి మనోజ్ తివారీ పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే బిజెపి అగ్రనాయకత్వం సమావేశమై సిఎం ఎవరన్నది తుది నిర్ణయం తీసుకుంటుంది.

### ఆప్‌ను ఓడించిన అంశాలు..

ఆప్ అగ్రనేతలు కేజ్రీవాల్, సిసోడియా తదితరులు అవినీతి కేసుల్లో జైలు పాలు కావడం, ప్రజలకు తాగునీటి కొరత, యమునా నీళ్ల వివాదం, అధ్వాన్నంగా మారిన పారిశుధ్య పరిస్థితులను బిజెపి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగింది. ఆప్‌దా, శీశ్ మహల్ ప్రచారాన్ని కూడా ప్రధాని మోడీ సహా మంత్రులు, ఇతర నేతలు ఓటర్ల మనస్సుల్లోకి చొప్పించగలిగారు. ఇక లెఫ్టినెంట్ గవర్నర్‌తో పాలనాపరమైన వివాదాలు కూడా ప్రజలను విసిగివేసారేలా చేశాయి. ఇవన్నీ ఆప్ ఓటమికి ప్రధాన కారణాలు నిలిచాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

### ఎవరికి ఎంత శాతం ఓట్లు

ఇండియా కూటమిలో ఉన్న ఆప్, కాంగ్రెస్ పార్టీల నడుమ ఢిల్లీ ఎన్నికల్లో ఏర్పడ్డ వైరుధ్యం ఓటమికి దారి తీసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఓటు షేర్‌ను పరిశీలిస్తే అది అవగతమవుతోంది. తాజా ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకున్న బిజెపికి 45 శాతం ఓట్లు రాగా, రెండో స్థానంలో నిలిచిన ఆమ్ ఆద్మీ పార్టీకి 43 శాతం ఓట్లు దక్కాయి.

## బిజెపి విజయం రాహుల్ పుణ్యం

**బిజెపికి అతిపెద్ద కార్యకర్త రాహుల్ గాంధీనే రేవంత్ ఢిల్లీకి పోయి కాంగ్రెస్‌కు గుండు సున్నా తెచ్చారు**

**తెలంగాణభవన్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్**

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): కాం గ్రెస్‌నేత రాహుల్‌గాంధీ దేశంలో బి జెపిని గెలిపిస్తున్నారని బిఆర్ఎస్ పా ర్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దేశంలో మో డీ బిజెపికి రాహుల్‌గాంధీనే అతిపెద్ద కార్యకర్త అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని.. ఒక వేళ వెళ్తే ప్రజలు తరిమి కొడతారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ విమర్శించారు. రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు.

తెలంగాణ భవన్‌లో శనివారం వికారాబాద్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సమావేశం, సిర్పూర్ కాగజ్‌నగర్ బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆయా నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భగా కెటిఆర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 140 ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సిఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా..? అని ప్రశ్నించారు.



## ఢిల్లీ బిజెపి విజయంతో నాంపల్లి మండల కేంద్రంలో సంబరాలు...

నాంపల్లి ఫిబ్రవరి 8 న్యూస్, (వార్త వేదిక సూర్యా): బిజెపి డిల్లీలో విజయం సాధించిన సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ అందేరా చలేగా.. సూరజ్ నిఖలేగా.. కమల్ ఖిలేగా.. అనే స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి గారి మాటలు ఈరోజు నిజం అయ్యాయి అని ఢిల్లీ గెలవాలి అనే మాట ప్రతి ఒక్కరి నోట వినిపించింది అన్నారు. మాన్య శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, గౌరవ హెూం మంత్రి అమిత్ షా గారు, దేశ బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా గారి సారధ్యంలో 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అత్యంత ఘనవిజయం సాధించాం. ఈ విజయం వేల మంది కార్యకర్తల చెమట చుక్కల ప్రతిఫలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### శ్రీ వేంకటేశ్వర స్వామీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 8 న్యూస్(వార్త వేదిక సూర్య): కొండ మల్లె పల్లి మండలం లోని పెండ్లి పాకాల గ్రామ పంచాయతీ గుడి తండ పరిధిలో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామీ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతర ఆలయ కమిటీ సభ్యులు రమేష్ నాయకును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాలో రాష్ట్ర SC ST కమిషనర్ మెంబర్ నేనవాత్ రాంబాబు నాయక్ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ . మాజీ సర్పంచ్ మధు నాయక్. వెంకట్ నాయక్ . భావోజి లక్కు నాయక్. మోతీలాల్ . బాలు నాయక్ గజీనగర్ మజి ఎంపిటిసి లక్కిదాస్ నాయక్. మోహన్ నాయక్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ బాలికల కళాశాలకు న్యాక్ B++ గ్రేడ్ గుర్తింపు రావడం అభినందనీయం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య): దేవరకొండ మండల పరిధిలోని మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ బాలికల కళాశాలకు న్యాక్ B++ గ్రేడ్ గుర్తింపు వచ్చుటకు సహాయ సహకరాలు అధించినందుకు గాను శనివారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ మరియు అధ్యాపకుల బృందం వారు దేవరకొండ ఎమ్మెల్యే



నేనావత్ బాలు నాయక్‌కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ బాలికల కళాశాలకు న్యాక్ B++ గ్రేడ్ గుర్తింపు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ దివ్య,జ్ఞానేశ్వరి,శ్యామల తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







## బిజెపి జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా నల్గొండ బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.

డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ 27 సంవత్సరాల తర్వాత అత్యధిక స్థానాలు గెలుచుకోవడం పట్ల నల్గొండ జిల్లా బీజేపి కార్యాలయంలో బీజేపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు ..ఈ సందర్భంగా ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు,



నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలందరూ ఆకర్షితులై డిల్లీలో బిజెపి పార్టీకి పట్టం కట్టారని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, నూకల వెంకటనారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కంచర్ల విద్యాసాగర్ రెడ్డి , బిపంగి జగ్జీవన్ రామ్, దాసోజు యాదగిరి ఆచారి, లోకనబోయిన రమణ ముదిరాజ్, బాకీ నరసింహ, బోగారి అనిల్ కుమార్, టంగుటూరి శ్యామ్, గుగులోతు తార, దేవి, తిప్పార్తి మండల అధ్యక్షులు వంగూరి రవి, కణగల్ మండల అధ్యక్షులు పరసనబోయిన ఈశ్వర్ బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



## 30నెలల్లో మీరాలం బ్రిడ్జ్

**ప్రముఖ పర్యాటక ప్రాంతంగా బ్రిడ్జిని తీర్చిదిద్దాలి 90 రోజుల్లో**

**బ్రిడ్జి డిపిఆర్‌ను సిద్ధం చేయాలి గ్రేటర్ పరిధిలో చేపట్టిన**

**అభివృద్ధి పనులపై అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**

హైదరాబాద్,ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య): అత్యంత ప్రముఖ ప్రాంతంగా మీరాలం బ్రిడ్జిని తీ ర్చిదిద్దాలి. 90 రోజుల్లో మీరాలం చెరువు పై నిర్మిస్తున్న బ్రిడ్జికి సంబంధించిన డిపిఆర్‌ను పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆ దేశించారు. 30 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూ ర్తి కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్ప ష్టం చేశారు. మీరాలం చెరువుపై నిర్మిస్తు న్న బ్రిడ్జికి సంబంధించి అధికారులకు ము ఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీ హెచ్ఎంసీకి సం బంధించి గ్రేటర్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై సిఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చి న్నపిల్లలను దృష్టిలో ఉంచుకొని మీరాలం బ్రిడ్జి పరిసరాలను ఆహ్లాదకరంగా రూపొందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ నిర్మాణంలో భాగంగా 2.425 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులు మూ డు ప్రతిపాదనలను చేశారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కొ త్త ప్లై ఓవర్లపై మరింత లోతుగా అధ్యయ నం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. రోడ్ల వెడల్పుకు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఎప్ సెట్,పీజీఈసెట్ 'కీ' అభ్యంతరాలకు రూ.500 ఫీజు రుసుమా? ఇదెక్కడి న్యాయం?

**ఫీజు రుసుము రూ.500 నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి**

**- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08(వార్త వేదిక సూర్య):** ఎప్ సెట్, పిజీ ఈ సెట్ తదితర ప్రవేశ పరీక్షల ప్రాథమిక 'కీ' లపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు రూ.500 చెల్లించాలని ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా గారు కలుగ చేసుకొని ప్రాథమిక అభ్యంతరాలకు రూ.500 ఫీజు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.మెజార్టీగా బడుగు,బలహీన వర్గాల విద్యార్థులే ఉన్నారని వారిపై ఆర్థికంగా భారం పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జన సైన్యం అధ్యక్షుడు సింగం నగేష్, ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందా మల్లేష్ మరణం చాలా బాధాకరం

**- సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందా మల్లేష్ మృతి పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ సానుభూతి తెలిపారు



. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ యువనేత తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్ వెంటనే వారి నివాసాన్ని సందర్శించి ఆయనా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. వారు చేసిన పార్టీకి సేవలు ఎప్పటికి మరవలేనివాని కొనియాడారు.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్స్, హెూటల్స్, లాడ్జిల యాజమాన్యంతో ముఖ్య కార్యకర్తల సమావేశం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08(వార్త వేదిక సూర్య):** పంజాగుట్ట ఐ అగర్వాల్ హాస్పిటల్ సోమాజిగూడ వార్డ్ ఆఫీస్ కార్యాలయం లోని స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎఎంహెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ పెంటయ్య, వాటర్ వర్క్స్ వినోద్, ఎంటమాలజీ నాగేందర్ అద్వరయంలో యాజమాన్యంతో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ... అందరూ కూడా టాక్స్ కచ్చితంగా



కట్టాలని ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్, ప్రాపర్టీ టాక్స్ అందరూ కూడా సకాలంలో కట్టి జిహెచ్ఎంసి కి తోడుపాటుని అందించాలని పేర్కొన్నారు అదేవిధంగా స్వచ్ఛ డివిజన్ ఏర్పట్లులో మీ యొక్క భాగస్వాములు కావాలని పేర్కొన్నారు అందరూ కుడా తప్పకుండా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ నాగరాజు, జగన్ విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో మంచినీటి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్,కార్పొరేషన్ ప్రెసిడెంట్ పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్





కోట వేణు గౌడ్,నార్సింగి మార్కెటింగ్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్,శ్రీకాంత్ గౌడ్ లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు మంచినీటి సమస్యలను ఎమ్మెల్యేను కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మంచినీటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి సమస్యలు తలెత్తితే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.





## రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా

# ప్రతి కార్యకర్త పనిచేయాలి

**- కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ఇంచార్జ్ బొంగు జంగయ్య గౌడ్**

**చౌటుప్పల్ ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరంగా పనిచేసే రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని లింగోటం గ్రామ ఎన్నికల ఇంచార్జ్ బొంగు జంగయ్య గౌడ్ అన్నారు శనివారం ఎన్నికల్లో భాగంగా కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి మన గ్రామాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జులు మలిగే మల్లేష్, సింగల్ విండో చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్ నాయకులు చేవెళ్లి కృష్ణ, ఉప్పు భద్రయ్య గంగాపురం గంగాధర్ గౌడ్ భారతరాజు నాగయ్య పూర్ణాల వెంకటేశం బొడిగ ఆనంద్ ఎర్రవిక్రమ్ చేవెళ్ల వెంకటేశం తూర్పుంటి రమేష్ ఎల్లయ్య పులిగిల్ల లింగస్వామి ఢిల్లీ మల్లారెడ్డి రాచకొండ నరసింహ కర్నాటి రవి తదితరులు పాల్గొన్నారు.



## 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగురవేయడం గర్వంగా ఉంది

**బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** చాలా ఏళ్ల తరువాత బీజేపీ పార్టీ ఢిల్లీలో గెలుపొందడం సంతోషంగా ఉందని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయోత్సవ సంబరాలను డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ ఆధ్వర్యంలో కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ విజయోత్సవ సంబురాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని,బాణాసంచా కల్చుతూ,స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జోగి రవి,సంతు గౌడ్,బబ్లూ,టి.చిన్న,శ్రీకాంత్ రెడ్డి,పాండు యాదవ్, వీ.లక్ష్మీ,నవారు మురళీధర్ రెడ్డి,బొమ్మరాజు, నరసింహ,భూపతి



రెడ్డి,శంకర్,గోవర్ధన్ రెడ్డి,అంజమ్మ,జయంతి,పూజ నందిని పోపట్,షకీల్,రామా రావు,శేఖర్, పి.నందు, చింటూ, మజార్, సురేష్,మొహమ్మద్ షకీల్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.





## హనుమాన్ దేవాలయ పనులను పరిశీలించిన రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో హనుమాన్ దేవాలయంలో నిర్మిస్తున్న దేవాలయ పనులను నాణ్యతతో చేపట్టాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని హనుమాన్ దేవాలయంలో నిర్మిస్తున్న దేవాలయ పనులను కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. భక్తులు ఆలయానికి వచ్చే క్రమంలో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంత మంచి కార్యానికి తనను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



బుచ్చిరెడ్డి, ఎల్వి రెడ్డి, టీ చిన్న, ఎన్ శంకర్ రెడ్డి, గోవిందరాజ్, వినయ్, వెంకటేష్, ఉత్తమ్, ఉదయ్, రాజా వర్ధన్ రెడ్డి, కిషోర్, శివాజీ, వల్లభ, దినేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలు కావద్దు..

**- పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్**

**పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య):** మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా మేలుకొలుపు పోలీస్ కళాబృందం పెద్ద శంకరంపేటలోని సంస్కార్ విద్యాల యంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు.. పేట ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి వ్యక్తిగత వికాసానికి అవసరమయ్యే ఆహారపు అలవాట్లు సోషల్ మీడియాలో విషయాలను సైబర్ నేరగాల నుండి



అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.. స్మార్ట్ ఫోన్ లను జాగ్రత్తగా వాడాలని సూచించారు.. పోలీసులు సమాజాన్ని రక్షించడమే కాదు సమ సమాజ మార్గదర్శకులు అని, విద్యార్థులకు మంచి స్నేహితులని వివరించారు. ఈ కార్యక్రమంలో మేలుకొలుపు కళాబృందం కోఆర్డినేటర్ ఏఎస్ఐ సురేందర్.. ఎస్ బి రాములు.. పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రావు దేశ్పాండే విద్యార్థులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో టియుటిఎఫ్ ఎవరికీ మద్దతు ప్రకటించలేదు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 08(వార్త వేదిక సూర్య)**

గత సంవత్సరం నవంబర్ 10వ తేదీన ఆదిలాబాద్ లో జరిగిన టి యు టి ఎఫ్ రాష్ట్ర శాఖ ఎన్నికల సమయంలో ఎన్నికలు నిబంధనల మేరకు జరగడం లేదు వాయిదా వేసి నిబంధనలు పాటించి ఎన్నికలు నిర్వహించండి అని ఆనాటి ఎన్నికల కమిటీకి వ్రాత పూర్వకంగా తెలియజేసినప్పటికి ఏక పక్షంగా





ఎన్నికల తంతు ముగించి కొత్త బాడీని ప్రకటించుకున్నారు. ఇది చెల్లదని మీమే నిజమైన టియుటిఎఫ్ వారసులమని కమిషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్య తెలంగాణ స్టేట్ హైదరాబాద్ గారికి పిర్యాదు చేస్తూ నిజమైన టి యు టి ఎఫ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న మరియు మిగతా కార్యవర్గం ఎన్నికోబడినట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో టి యు టి ఎఫ్ ఎవరికీ మద్దతు ప్రకటించలేదని త్వరలో నిర్ణయం తెలియజేస్తామని తెలిపారు.

## పోలేపల్లి పంచాయతి కార్యదర్శిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలి


**టీ. ఎస్.ఎమ్మార్పీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ డిమాండ్**

**దేవరకొండ ఫిబ్రవరి 8 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో వాటర్ పైపు పగిలిపోయి 15 రోజులు అవుతున్న పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి ఇట్టి సమస్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి 15 రోజులు అవుతున్న కనీసం చూడటానికి రాలేదు మేము అక్కడికి పగిళ్ల నర్సింహ ను ఫోన్ చేసి అక్కడికి పంపిస్తా అతను చూశాక చెప్తా అన్నాడు అసలు పోలేపల్లి గ్రామానికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులుకు చెప్పాలా సమస్యలు లేదా పగిళ్ల నరసింహకు చెప్పాలా అర్థం గాని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఆ ఇంట్లో ఉన్న వారు ఇంట్లో నుండి బయటికి వెళ్లాలన్న వెళ్లకుండా గుంత తీసి పెట్టి వారం గడుస్తున్న ఇప్పటివరకు పట్టించుకోకుండా ప్రజల్ని ఇబ్బంది పెడుతూ 15 రోజుల నుంచి ఏ ఒక్క రోజు కూడా గ్రామ పంచాయతీకి రాకుండా ఉన్న పంచాయతీ సెక్రెటరీ మీద పై అధికారులు చర్యలు తీసుకోవాలి గత మూడు నెలల క్రితం కూడా ఊరిలో ఎలాంటి నీటి సమస్యలు మురికి కాలువల పిచ్చి మొక్కల విషయంలో పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి సస్పెండ్ కావడం జరిగింది అయినా తిరిగి ప్రతిరోజు గ్రామానికి విధులు నిర్వర్తించకుండా పట్టించుకోకుండా ఉన్నవారిని ఈ గ్రామం నుండి ట్రాన్స్ఫర్ చేయవలసిందిగా పై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది



కాంగ్రెస్ రాజకీయ నాయకులు తమ స్వార్థాల కోసం వాళ్ల పనులు వాళ్లు చెప్పినట్టుగా వినిపించుకొని సెక్రెటరీ ఊర్లోకి రాకుండా చేస్తున్న వారిని గ్రామ ప్రజలు గుర్తించాలని తెలియపరచడం జరిగింది గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన అధికారికి పటన్నట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి వెంటనే ట్రాన్స్ఫర్ చేయాలని టీఎస్ ఎంఆర్పిఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు డిమాండ్ చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మునగనూరులో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం

## - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఎల్ బి నగర్,ఫిబ్రవరి 8(వార్త వేదిక సూర్య): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సంకల్పించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి
రంగారెడ్డి , రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాది రెడ్డి, యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,తమ కుటుంబ సమేతంగా హాజరై ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఆలయ నిర్మాణ కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేశారు. ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం
కృషి చేస్తున్న మన గౌరవ ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆలయ నిర్మాణం ద్వారా సమాజానికి శ్రేయస్సు చేకూరాలని ఆకాంక్షించారు.

ఈ మహోత్సవ కార్యక్రమం భక్తుల ఉత్సాహం, భజనలు, మంగళ వాద్యాలతో ఆనందంగా, భక్తి పరవశంగా సాగింది. శంకుస్థాపన అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించి, ఈ పవిత్ర సందర్భాన్ని మరింత ఘనంగా నిర్వహించారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

పాలకుర్తి, ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య): పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో చేరిన జెడ్పి కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ మదార్.. పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి అనంతరం మదార్ మాట్లాడుతూ....
రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా నడుస్తుందని, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ లాంటి జటిల సమస్యల పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీకి మైనార్టీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు వైద్యం పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి ఎన్నో పథకాలను పేద ప్రజల కోసం తీసుకువచ్చిందని భవిష్యత్తులో ఇంకా అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్,కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్,తీగారం మాజీ సర్పంచ్ పోగు



శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఢిల్లీ గడ్డపై రెపరెపలాడిన బిజెపి జెండా

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం..

## పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్...

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 8(వార్తావేదికసూర్య): పెద్ద శంకరంపేట్ భారతదేశ అభివృద్ధి.. సుస్థిర పాలన భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోనం విట్టల్ అన్నారు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుచుకోవడంతో శని వారం బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి.. నాయ కులు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని.. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని పేర్కొన్నారు.. ఢిల్లీలో ప్రజలు బిజెపికి అధికారం ఇవ్వడంతో అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బి జె వై ఎమ్ అధ్యక్షులు బొగుడాల కృష్ణ.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్, రాజు పటేల్ సురేష్ ఆంజనేయులు వెంకటేశం అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో మంచినీటి సమస్యకు చర్యలు తీసుకోవాలి

## ఒకటో వార్డు మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, రమణారెడ్డిలు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): ఏళ్లు గడుస్తున్నా మంచినీటి సమస్యతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు అనేక



అవస్థలకు గురవుతున్నారని ఒకటో వార్డు మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, రమణా రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా రెండు రిజర్వాయర్లు




ఉన్నప్పటికీ వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు అధికారులకు



ఎన్ని వినతిపత్రాలు అందజేసినా స్పందించడం లేదని వారు ఆరోపించారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు ప్రతినెల రూ.1500 వెచ్చించి నీటిని కొనుక్కునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని వివరించారు.

# విద్యార్థుల కోసం ఉచిత ఇంటర్నెట్ సదుపాయం కల్పించిన రాము యాదవ్

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలి పురానికి చెందిన భవాని కేబుల్ ఇంటర్నెట్ యజమాని రాము యాదవ్ విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్ నిర్వాహణకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించడం గొప్ప విషయమని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి అన్నారు.

విద్యార్థులు చదువుకునేందుకు అణువుగా ఇంటర్నెట్ సదుపాయాన్ని రాము యాదవ్ కల్పించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు సైతం సంతోషం వ్యక్తం చేశారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించారు.

ఈ సందర్భంగా ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకొచ్చిన రాము యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, కిషోర్ రెడ్డి, రాము యాదవును అభినందించారు. వారితోపాటు ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, మమత, యాదమ్మ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.








# నార్సింగి మున్సిపాలిటీలో బీజేపీ పార్టీ సంబరాలు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు దేశ ముఖచిత్రాన్ని మార్చివేశాయని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడంతో శనివారం నార్సింగి మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ గారి ఆధ్వర్యంలో కోకాపేట గ్రామంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లిపల్లి బుచ్చిరెడ్డి, కౌకుంట్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ గోవింద్ గారి శివరాజ్, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ పత్తి జగదీప్, ఓబీసీ యువ మోర్చా అధ్యక్షులు కావలి సురేందర్, మోర్చా చంద్రశేఖర అప్ప, ఎస్సీ మార్చ మద్దూరి అనిల్ కుమార్, కటిక నర్సింగ్, కృష్ణ గౌడ్, నరేష్, హనుమంతు, సాయి కిరణ్, భాస్కర్, అరవింద్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ గెలుపు చరిత్రలో నిలిచిపోవడం ఖాయం

## తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): ఢిల్లీలో బీజేపీ గెలుపు చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు. 27 ఏళ్ల సుదీర్ఘ





విరామం తరువాత ఢిల్లీలో బీజేపీ భారీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ గెలుపొందడంతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి చౌరస్తాలో బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలను ఢిల్లీ ప్రజలు నమ్మలేదన్నారు. అందుకే ఫలితం బీజేపీకి అనుకూలంగా వచ్చిందని వ్యాఖ్యానించార. భవిష్యత్తులో తెలంగాణలోనూ కమలం వికసించడం తథ్యమని బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ముదిరాజ్, విట్టల్, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ, స్వప్న, పవన్, మల్లేష్ చారి, ప్రకాష్, వెంకటేష్, పెంటారెడ్డి, హర్షిత, రాజ్పాల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశంలో అభివృద్ధి

## - మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): బీజేపీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో దేశ రాజధాని అయిన ఢిల్లీ రాష్ట్రంలో బిజెపి అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుబి మోగినందున మణికొండ మర్రిచెట్టు సర్కిల్లో విజయోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి



కొమురయ్య, రాష్ట్ర నాయకులు సుధాకర్, నాయకులు సిద్ధప్ప, బీరప్ప, రాజశేఖర్, ఇంద్ర, అనిత, వందన, లక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, హంస రాజు, వినోద్, ప్రసాద్, కాశీ, వెంట రెడ్డి, సతీష్, శ్రీనివాస, టీనా,వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి ఎండి. జహంగీర్

**వలిగొండ ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం శనివారం మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, మరింతగా ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా విస్మరించిందని 8 మంది ఎంపీలు ఇద్దరూ మంత్రులు ఉన్న రాష్ట్రంలో పెండింగు ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేకపోయిందని, కార్పొరేట్లను తృప్తిపరిచేందుకు పెట్టిన బడ్జెట్ మాత్రమేనని, ఈ బడ్జెట్ వల్ల పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, కళ్లెం



సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కర్ణకంటి యాదయ్య, దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, బూడిద మణెమ్మ, నాయకులు పల్సంస్వామి,ఏనుగుల నర్సింహా, పలుసం లింగం,దయ్యాల మల్లేశం,సిర్పంగి శ్రీరాములు, చేగురి నగేష్,రాదారపు మల్లేశం,అడిషర్లపల్లి ధర్మచారి,రాపోతు వెంకులు, కొలగాని వెంకటేశం,కొమ్ము స్వామి,ఏటెల్లి నర్సింహా, కండకట్ల సాయిరెడ్డి,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య, ధ్యాన బోయిన యాదగిరి,పిట్టల అంజయ్య,పెద్దగోని భీమరాజు,పోలేపల్లి స్వామి, వేముల అమరేందర్, కందుల మత్స్యగిరి, భూపతి రాములు, సలిగంజి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాటిమాట్లలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మోత్కూరు ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాటిమాట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వారి వారి పాత్రలు పోషిస్తూ స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలిగా ఎడమ కీర్తి, ఎంఈఓ గా పరాల శిరీష, ఎంపీడీవో గా కొమ్మూరి సాయి సిరి, డీఈవో గా పర్వతగిరి జ్యోత్స్న, కలెక్టర్ గా జటంగి శ్రావణి, ఎమ్మెల్యే గా ఎలుక శివ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా విద్యార్థినీ విద్యార్థులు వారి వారి పాత్రలను నిబద్ధతతో పోషించి విజయవంతం చేశారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా అధికారులుగా వారి పాత్రలను దిగ్విజయంగా పోషించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఇలాగే చక్కటి ప్రతిభ గుర్తు చేసుకుంటూ భవిష్యత్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ముక్కామల లింగమల్లు, గాదె వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య ,వంగూరి యాదయ్య ,దర్శనం వెంకన్న, కురిమేటి యాదయ్య, కనపర్తి కవిత, ధీరావత్ తిరుపతి నాయక్, కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ విజయంపై మోత్కూరులో సంబరాలు

**మోత్కూరు ఫిబ్రవరి 08 ( వార్తవేధిక సూర్య) :** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బా.జ.పా. పట్టణ కమిటి ఆధ్వర్యంలో బాణాసంచి కాల్చి .స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సంద ర్భంగా బా.జ.పా. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై డిల్లీ ప్రజలు బా.జా.పా.కి అవకాశం కల్పించారని తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగుర వేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బా.జ.పా.జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా, మాజీ మండల అధ్యక్ష కార్యదర్శులు ధీటి సందీప్, సజ్జనం మనోహర్, నాయకులు చేకూరి మల్లేశం, జినుకల దశరథ, కొనతం శ్రీకాంత్ రెడ్డి, అన్నెపు సత్యనారాయణ,



నర్సింగ్ మహేష్, పురుగుల కృష్ణ, బద్దం విజయ్ కుమార్ రెడ్డి, సతీష్, సందీప్, మహిళ మోర్చా నాయకులు ఏషాబోయిన రమణ,



బొడిగే స్వీటీ తదితరులు పాల్గొన్నారు.

# వెల్వర్తి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుంభం జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం మండల పరిధిలోని వెల్వర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బత్తెపు అంజయ్య, పరకాల ముత్యాలు, చేగూరి ఎల్లయ్య, బూడిద బిక్షమయ్య, బైరు సైదులు గౌడ్, ఎడవెల్లి మల్లేశం, బొజ్జ కిష్టయ్య, చెవ్వ మధు ముదిరాజ్, పిట్టల గణేష్, దుడ్డు రమేష్, గంజి అశోక్, చెవ్వ చిన్న వెంకటేశం, బూడిద జహంగీర్, ఎడవల్లి పాపయ్య, మల్లం ఉపేందర్, రవ్వ నరేందర్, ప్రభాకర్, బూడిద కిషన్, బూడిద మైసయ్య, మారబోయిన స్వామి, బత్తెపు శేఖర్, కలువల



లింగస్వామి, బత్తెపు శ్రీను, కలువల నంద స్వామి, మారబోయిన మత్స్యగిరి, గంగదారి అశోక్, మేడి గణేష్, ఉక్కుర్తి మల్లేష్, నారి ముత్యాలు, బూడిద రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ కల్యూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా నిర్వహిస్తున్న తోపుడు పండ్ల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి : సురేష్



**మోత్కూరు ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య):**మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తా ( చెరువుకట్ట) పై ప్రభుత్వ ఖాళీ స్థలాలల్లో ఉన్నటువంటి స్థలాలలో చిరు వ్యాపారం పెట్టుకుంటామని కొన్ని ఐరన్ డబ్బాలు వేసి షాపులు పెట్టడం లేదని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. శనివారం నాడు ఈ మేరకు స్థానిక మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్‌కు యూత్ కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అడ్డగోలుగా ఐరన్ డబ్బాలు వేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు లేకుండా కొంతమంది స్థలం ఉండాలని ఉద్దేశంతో ఐరన్ డబ్బాలు వేసి నేడు ఖాళీగా దర్శనమిస్తున్నాయని అన్నారు. అదే విధంగా తోపుడు బండ్లపై పండ్ల వ్యాపారం చేస్తున్న కొంత మంది వ్యాపారులు వారికి కేటాయించిన స్థలాలలో కాకుండా వేరేచోట నిర్వహించి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా (తోపుడు బండ్లపై)పండ్ల షాపులు పెడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మరికొంత మంది డబ్బాలు కిరాయికి ఇచ్చుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. ఖాళీగా ఉన్న డబ్బాలను తొలిగిస్తే . స్థానిక యువత ఏదైనా చిరు వ్యాపారులు పెట్టుకుంటారని తెలిపారు. తక్షణమే వాటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కుంభం జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఫిబ్రవరి 8 (వార్తావేదిక సూర్య):** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని నగేష్ గౌడ్, గుండాల సాయి గౌడ్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు పండ్లు, బ్రేడ్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, కాసుల వెంకన్న, గరిసె రవి, యూత్ కాంగ్రెస్



జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, బుగ్గ ఉదయ్, మైసొల్ల ప్రవీణ్, పూసుకురి లింగస్వామి, ఓర్సు మనోజ్ కుమార్, లోడే శ్రీకాంత్, బంగారి మైపాల్, శ్యామల సాయికుమార్, చిన్నపాక నరేందర్, పబ్బు శివ, ఆదిమూల సోమేశ్, బత్తిని వెంకటేశం, మైసొల్ల వెంకటేశం, జనగాం దశరథ, బత్తిని అరుణ్ కుమార్, గొలుసుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల ఉపాధ్యాయులైన వేళ

**వలిగొండ ఫిబ్రవరి 8 (వార్తావేదిక సూర్య):** విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు చదువు చెప్పిన ఆహ్లాదకరమైన వాతావరణం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం లాంటి కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర వేస్తాయని, విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హనీప్ అహ్మద్, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు గ్రామపంచాయతీ మధిర అప్పా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుక్క చిన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం తుమ్మల



నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నరసయ్య సేవాసమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ పోలేపాక చమ్మయ్య, నాయకులు ఆవుల అంజయ్య, గాదె నరసింహ, సుక్క రామచంద్రయ్య, దేశపాక లచ్చయ్య, కిష్టమ్మ, లక్ష్మమ్మ, యశోద, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

**వలిగొండ ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని జాలు కాల్వ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం రాములు శనివారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కళ్లెం రాములుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను చూసి పార్టీపై విసుకు చెంది బిఆర్ఎస్ పార్టీలో చేరారని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మద్దెల సందీప్, గ్రామ శాఖ అధ్యక్షులు ముగ్గ మత్స్యగిరి, కళ్లెం వెంకటేష్, కాశీం, భాస్కర్ రెడ్డి, ముగ్గ వెంకటేష్, మచ్చగిరి, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వలిగొండ ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో, మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం



సందర్భముగా శనివారం సంగెం గ్రామం వద్ద గల భీమలింగం వద్ద శివలింగానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కేకు కత్తిరించి,టపాసులు పేల్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు అయిటిపాముల రవీంద్ర సౌజన్యంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, గరిసె రవి,కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, పల్లెర్ల సుధాకర్, పోలేపాక జానకి రాములు, ఎమ్మె లింగస్వామి, బత్తిని సహదేవ, ఉక్కుర్తి స్వామి, ఉక్కుర్తి చంద్రయ్య, గంజి అశోక్, చెవ్వ మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## బీజెపి శ్రేణుల సంబరాలు

**వలిగొండ ఫిబ్రవరి 8 (వార్తావేదిక సూర్య):** శనివారం నిర్వహించిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘనవిజయం సాధించినందుకు గాను మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, సీలోజు శ్రీరాములు, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, కణతాల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు మూషిపట్ల గ్రామాలలో పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ

### - ఎంఈ.ఓ.గోపాల్ రెడ్డి

**మోత్కూరు: ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాల"ను శనివారం నాడు ఎం.ఈ.ఓ.తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు





ఉపాధ్యాయులు బోధిస్తున్న పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా ముషిపట్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యాబోధన ఏలా జరుగుతుందని తెలుసుకున్నారు.అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులను, వంటచేసే సిబ్బందిని అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి మన ఆత్మకూరు వాట్సాప్ గ్రూప్ సభ్యుల చేయూత

**అత్మకూరు ఎం: ఫిబ్రవరి 9 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రానికి చెందిన కొంగరి మల్లయ్య(62) జీవనోపాధి కోసం గత 30సవత్సరాల క్రితం ఖమ్మం వెళ్లి హమాలి కూలి చేస్తూ భార్య ఇద్దరు ఆడపిల్లలను పోషించుకుంటూ జీవనం



సాగిస్తుండగా కిడ్నీల సమస్యతో ఇటీవల మృతి చెందిన విషయం పై ఆత్మకూరు గ్రూప్ లో పెట్టిన మెసెజ్ కు స్పందించిన వాట్సాప్ సభ్యుల సహకారం ద్వారా వచ్చిన నగదు 38,851 రూపాయలను బాధిత కుటుంబానికి అందచేసి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో మురారిశెట్టి మల్లేశం, యాస గోవర్ధన్ రెడ్డి,మజ్జిగ రాంబాబు, బండ చంద్రయ్య, కోరే ఐయ్య లం, మజ్జిగ మల్లయ్య,కోరే కానుకయ్య, కోరే యాదయ్య,మజ్జిగ నరేష్, బండ నర్సయ్య,కొంగరి ఎల్లయ్య, శ్రీశైలం, మల్లేష్,కుమార్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

**మోత్కూరు ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని ముషిపట్ల గ్రామానికి చెందిన బాసోజు ఉపేంద్ర చారి మాతృవియోగం భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఉపేంద్రచారి కుటుంబానికి అతని 7వ, తరగతి, బాల్య మిత్రులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ బ్యాచ్ మిత్రులు సేకరించిన 20,000 ఆర్థిక అందించి స్నేహితునికి అండగా నిలిచి శభాస్ అనిపించుకున్నారు.





## బిజెపి విజయోత్సవ సంబరాలు

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య):** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల భూదాన్ పోచంపల్లిలో బిజెపి మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాన నేతాజీ చౌరస్తా బానసంచాలు కాల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేష్, మండల కమిటీ అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చోక్కారెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తండ రమేష్, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బసవయ్య, పోచంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ఏలే శ్రీను,సీనియర్ నాయకులు సిహెచ్ బిక్షపతి, సీత లక్ష్మయ్య, ఎర్ర లక్ష్మణ్, రూరల్ కార్యదర్శి గంగాదేవి విజయ్ ముది రాజ్, ఇడమోని అంజి యాదవ్ టౌన్ బీజేవైఎం అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, సిద్ధు, మనీష్, బంగారంరాజు చంద్రహాసన్, రవీందర్ రెడ్డి, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** అడ్డం వచ్చిన కుక్కను తప్పించబోయి వ్యక్తి ద్విచక్ర వాహనంపై నుండి పడి గాయలపాలైన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిలో గల ముత్తిరెడ్డిగుడేంలో వైన్స్ ఆవరణలో చోటు చేసుకుంది, హైదారాబాద్ లోని నాచారంకు చెందిన పటేర్ విరన్న



(50) తమ వ్యక్తి గత పనుల రీత్యా తమ స్వంత గ్రామం ఆలేరుకు ఉదయం బయలుదేరాడు. రాయగిరి నుండి ఆలేరు కు వెళ్ళాల్సి ఉండగా దారి తప్పి మోత్కూరు రహదిరిలోకి వచ్చాడు. అలా ప్రయాణిస్తున్న క్రమంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామ శివారులో గల వైన్స్ ఆవరణలో ఒక కుక్క అతనికి వాహనానికి అడ్డుగా రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా తన వాహనం పై నుండి కింద పడడంతో తలకు ,మోచేతికి గాయాలు



అయ్యాయి,వెంటనే గమనించిన స్థానికులు అతన్ని రోడ్డు పక్కకు పడుకోబెట్టి అంబులెన్స్ కి సమాచారం అందించారు.

ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ లో క్షతగాత్రున్ని భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రాణాపాయం తప్పినట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం.

### దేవాలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి-కల్పన దంపతులు ఆధ్వర్యంలో

## ఘనంగా సర్వేల్‌లో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం

**నారాయణపురం,వార్తా వేధిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి 92వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం సందర్భంగా తేదీ 07-02-2025 రోజున శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా డప్పు సప్పులతో, సన్నాయి మేళంతో ఊరిలో ఉన్న సెంటర్ తలవాల్ పందిరి కింద అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి - కల్పన దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త శేఖర్ రెడ్డి-కల్పన దంపతులు మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి దీవెనలు ఎప్పుడు మా గ్రామం పైన ఉండాలని గ్రామంలో ప్రజల గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశ ఐశ్వర్యాలు ఎల్లప్పుడు మాపైన ఉండాలని స్వామివారిని మనసారా వేడుకుంటున్నాము.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మాజీ చైర్మన్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ నెంబర్లు, మరియు గ్రామంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు మహిళలు ,యువ కులు, తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచపల్లి ఫిబ్రవరి 8 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మోటే రజిత రాజు, భోగ భానుమతి విష్ణు, టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగూరి పాండు, కుక్క కుమార్ , ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కుక్క బాల నరసింహ,యూత్ కాంగ్రెస్ నాయకులు సిత సుధాకర్, జీనుకల జయసూర్య, చేరాల సుధీర్, గంగాదేవి మహేష్, పెంట నవీన్, ఎన్ యు యు ఐ టౌన్ అధ్యక్షులు కుక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌లను పేదలు సద్వినియోగించుకోవాలి : గోకరి సురేష్ గౌడ్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ లను చేరువ చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్ పూర్ కు చెందిన కే అమృతకు రూ.82 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి చెక్కును అందించారు.

ఈ సందర్భంగా గోకరి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు సీఎం రిలీఫ్‌ఫండ్ వంటి పథకాలను సద్విని యోగించుకోవాలని సూచించారు.






### కాంగ్రేస్ పార్టీ పాత మండల, గ్రామశాఖ

## కమిటీలన్ని రద్దు

**మోటకొండూర్/వార్తా వేధిక సూర్య:** టి పి సి సి,డి సి సి,తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని కాంగ్రెస్ పార్టీ పాత గ్రామ శాఖలు, మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు మండలంలో త్వరలో నూతన గ్రామ కమిటీలు మండల కమిటీ పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ తెలిపారు. ఆదేశాలను అందరు గమనించి తదుపరి నిర్వహించే నూతన కమిటీలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కోంతం మోహన్ రెడ్డి, వంగాల మల్లేష్ గౌడ్, జూకంటి మధు, భూమండ్ల శ్రీనివాస్, గిరబోయిన మల్కయ్య, రేగు శ్రీనివాస్,సునిల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు


**రామన్నపేట, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడం గర్వించదగ్గ విషయం అని శనివారం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య అన్నారు. అదేవిధంగా అవినీతిని అంతం చేస్తానని మాయ మాటలు చెప్పి లిక్కర్ స్కామ్ లో అవినీతికి పాల్పడి జైలుకు వెళ్లి ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో



ఘోరంగా ఓటమిపాలై మళ్లీ జైలుకు వెళ్ళుటకు సిద్ధంగా ఉండాలని, అవినీతికి అభివృద్ధికి జరిగినటువంటి ఎన్నికల యుద్ధంలో దేశ రాజధాని ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఎమ్మెల్యే మందుల సామేల్ రాక

**మోత్కూరు, ఫిబ్రవరి 08(వార్త వేదిక సూర్య):** ఎస్.సి.వర్గీకరణ, బీసీ కులగణన చేసి అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఆమోదం తెలిపినందుకు ఈ నెల 9 (ఆదివారం) నాడు ప్రజలకు వివరించేందుకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరులో మీడియా సమావేశం ఏర్పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు తెలిపారు అనంతరం ఆర్య వైశ్య సంఘం భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నట్లు చెప్పారు.



## యెల్లంల మణెమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్ష పార్టీల నేతలు

**మోటకొండూర్/వార్తా వేధిక సూర్య:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి మాతృమూర్తి యెల్లంల మణెమ్మ ఇటీవలలో మరణించారు ,వారి



స్వగృహం మోటకొండూరు మండలంలోని చామాపూర్ గ్రామంలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ భాస్కరునీ రఘునాథరాజు, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్య నారాయణ, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ,అఖిల పార్టీల నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు.

## యెల్లంల మణెమ్మకు ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు

**మోటకొండూర్/వార్తా వేధిక సూర్య:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి మాతృమూర్తి యెల్లంల మణెమ్మ ఇటీవలలో మరణించారు, వారి స్వగృహం మోటకొండూరు మండలంలోని చామాపూర్ గ్రామంలో దశదినకర్మ




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టు లు షేక్ ఉస్మాన్ (ప్రజా పక్షం), చామల మాల్లరెడ్డి (వార్తా), పుల్లె నరేష్ (నవతెలంగాణ),గుర్రాల నాగరాజు (క్యు న్యూస్, శనార్తి తెలంగాణ) జర్నలిస్టు లూబ్ పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు.






## మారుతి సుజుకి పవన్ మోటార్స్ వారి ఆధ్వర్యంలో

# ప్రీమియం క్రికెట్ పోటీలు

### పవన్ మోటార్స్ మేనేజర్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలో మర్రిగూడ బైపాస్ నందు పవన్ మోటార్స్ షోరూమ్ లో పనిచేస్తున్న 300 మంది సిబ్బందికి రేపు నల్లగొండ పట్టణంలో మేకల అభినయ స్టేడియంలో జరగబోయే క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సంస్థలో పనిచేస్తున్న వారందరూ ప్రతిరోజు ఉద్యోగ బాధ్యతలే కాకుండా మానసిక శారీరక ఉల్లాసంగా సంతోషంతో కూడిన ఆటలు కూడా ఆడాలని సంస్థ అధినేత కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి రేపు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తన మాటల్లో తెలిపారు. క్రికెట్ క్రీడలు నిర్వహించు వారు పవన్ మోటార్స్ హెచ్ఆర్ నీలం మోహన చిన్నపంగు సుధాకర్ కార్యవర్గ సిబ్బంది తదితరులు పాల్గొంటారు.

# సఫా పబ్లిక్ స్కూల్ 24 వార్షికోత్సవం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో సఫా పబ్లిక్ స్కూల్ 24 వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.




కార్యక్రమంలో మౌలానా ఎస్సానుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సమద్ ,మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన డిఎస్పి కే.శివరాం రెడ్డి

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 8(వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశం మేరకు మిషన్ పరివర్తన యువతేజ ప్రోగ్రాంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో కబడ్డీ పోటీలు నిర్వహించారు. పజ్జూర్



మరియు తిప్పర్తి జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ అధ్యంతం కంట భరితంగా సాగి డ్రా కాగా సూపర్ ఐదు రైడ్లు ద్వారా పజ్జూర్ టీం విజేతగా నిలిచింది. డిఎస్పి నల్గొండ కే శివరాం రెడ్డి పాల్గొని విజేతలైన జట్లకు ట్రోఫీ మరియు క్యాష్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాంలో సిఐ శాలిగౌరారం కే కొండల్ రెడ్డి, ఎస్ఐ తిప్పర్తి బి సాయి ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజనుల దైవం మాత్ర సాత్ స్వామి మహా బోగ్ బండార్ వేడుకలు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య):** దామరచర్ల మండలం పెద్దతండలో నిర్వహించిన గిరిజనుల దైవం మాత్ర సాత్ స్వామి మహా బోగ్ బండార్ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గ్రామస్థులతో కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో పంటలు బాగా పండాలని రైతులు, గ్రామస్థులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ గారు, సిద్దు నాయక్ గారు.. గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎఫెక్టే

# నేటి ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా రావటానికి కారణం

**-కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వ వైఫల్యాలే ఈ ఫలితాలకు కారణం..**

**-ఇక్కడ ప్రభుత్వం నడపడం చేతకాని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ కాంపైనర్‌గా ఊపుకుంటూ వెళ్లి ఢిల్లీలో ప్రచారం చేస్తే**

**-పార్టీపై ఉన్న నమ్మకం పూర్తిగా పోయి బోర్లా పడ్డాడు**

**-వీళ్ళ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీకి దేశ రాజధానిలో పరువు తీసేల చేసింది**

**-రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు ఉంటాయి**

**-వచ్చే జనరల్ ఎలక్షన్స్ లలో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఇదే తరహాలో గుండు సున్నా రావడం ఖాయం**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ ఫిబ్రవరి 8 న్యూస్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎఫెక్టే నేటి ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా రావటానికి కారణం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వ వైఫల్యాలే ఈ ఫలితాలకు కారణం అని ఆయన అన్నారు. ఇక్కడ ప్రభుత్వం నడపడం చేతకాని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ కాంపైనర్ గా



ఊపుకుంటూ వెళ్లి ఢిల్లీలో ప్రచారం చేస్తే ఇలా ఉంటుంది అని ఆయన హెద్దేవా చేశారు. పార్టీపై ఉన్న నమ్మకం పూర్తిగా పోయి బోర్లా పడ్డాడు అని ఆయన ఆరోపించారు. వీళ్ళ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీ కి దేశ రాజధానిలో పరువు తీసేల చేసింది అని ఆయన అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు ఉంటాయి అని ఆయన తెలిపారు. వచ్చే జనరల్ ఎలక్షన్స్ లలో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఇదే తరహాలో గుండు సున్నా రావడం ఖాయం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పని అయిపోయింది. మొన్న మహారాష్ట్ర, ఇయ్యాల ఢిల్లీలో ఎక్కడా ప్రజలు పట్టించుకోలేదు అని ఆయన అన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో ఇక్కడా అదే జరుగుతుంది అని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు.

అందుకే ప్రజలు తిరగబడుతున్నారు అని ఆయన అన్నారు. పంటలకు నీళ్లు ఇయ్యలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఇప్పుడు ఉన్నది అని ఆయన చెప్పారు. రేషన్ కార్డులకు మీ సేవా దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు అని ఆయన అడిగారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నరు. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ నేనా? ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా? బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగింది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూ మోసం చేస్తున్నారు. జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందేమి లేదు. దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి అని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవండి అని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతీ రైతుకి నీరు అందాలి : ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 08 (వార్త వేదిక సూర్య):** వజీరాబాద్ మేజర్ ద్వారా విడుదల చేసిన నీరు వారబంధీల వారీగా నిలిపివేయడం మూలాన కేనాల్ టైల్ చివరిలో ఉన్న గ్రామాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఇరిగేషన్ అధికారులతో కలసి వజీరాబాద్ మేజర్ కాలువ పూర్తిగా పరిశీలించారు. వారబంధిల కారణంగా మైనర్ కాలువాలు అధికంగా ఉండటం మూలాన నీరు చివరి వరకు అందడం లేదు కావున వారబంధీలని నిలిపివేయాలని ఉన్నత అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు... అలాగే కాలువల్లో పేరుకు పోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని వాటి ద్వారా నీటి ప్రవాహం వేగం తగ్గటం మూలాన కూడా చివరి వరకు అందడం లేదన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ప్రతీ ఒక్క రైతుకి నీరు అందేలా



ప్రతీ ఎకరాకు నీరు వచ్చేలా నీటిని విడుదల చేయిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి రైతులు ఆనందంతో



కృతజ్ఞతలు తెలియజేసారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఢిల్లీ విజయం చారిత్రాత్మక విజయం : జంగిటి మల్లేష్ యాదవ్

**దేవరకొండ, ఫిబ్రవరి 8(వార్త వేదిక సూర్య):**
శనివారం వెలువడినటువంటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చారిత్రాత్మక విజయం సాధించినందున భారతీయ జనతా పార్టీ సంబరాలు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబరాలు జరుపుకున్నారు

ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల ప్రధాన కార్యదర్శి జంగటి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆగడాలను లిక్కర్ స్కాంలో ఎన్నో కుంభకోణాలు చేసినటువంటి కేజ్రీ వాల్‌ను తన్ని తరిమి తన సొంత నియోజకవర్గంలో కూడా గెలవకుండా బుద్ధి చెప్పినటువంటి న్యూఢిల్లీ ప్రజలకు అభివందనాలు చేయడం జరిగింది రాబోయే రోజులలో కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఈ అవినీతి రేవంత్ పాలనను తరిమికొట్టి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్టిమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి నాయక్ మండల ప్రధాన కార్యదర్శి జితేందర్ మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు



ఎండి జహీర్ గంట శీను రమేష్ చందు రమేష్ శ్రీకాంత్ విజయ్ మల్లేష్ మత్రుగణేష్ నాగ దేవేందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత**

**ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి**

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ ఫిబ్రవరి 8 (వార్త వేదిక సూర్య):**
ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం పిఏపల్లి మండలం బాలాజీ నగర్ లో వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని సన్మానించారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,రమావత్ దస్రు నాయక్,మద సుధాకర్ గౌడ్,అర్వపల్లి నర్సింహ,బోడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి,రాయినబోయిన శ్రీను,రమావత్ తులిసిరామ్,కర్నాటి రవి, రమావత్ దామోదర్, బన్సీలాల్, నర్సింహ, తదితరుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జెల్లేల సత్తయ్య పార్థీవ దేహానికి నివాళి అర్పించిన ఏడుదొడ్ల రవన్న

**నాంపల్లి ఫిబ్రవరి 8 న్యూస్,(వార్తా వేదిక సూర్యా):**
నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన జెల్లెల సత్తయ్య అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు పెద్దపురం చేరుకొని సత్తయ్య పార్థీవ దేహానికి పుల మాల వేసి, నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు నాంపల్లి మండల బీ ఆర్ ఎస్ యస్టి సెల్ అధ్యక్షులు సపవత్ సర్దార్,నరసింహులగూడెం మాజీ సర్పంచ్ బ విష్ణువర్ధన్,నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడు కొండలు,నాంపల్లి మండల ఎస్ సి సెల్ నాయకులు ఏదుల్ల సుందర్, బి ఆర్ ఎస్ మండల నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి, ఒంటెద్దు సత్తి రెడ్డి, జెళ్ళల యాదయ్య, వడ్త్య హనుమంత్,మెగవత్ హనుమంత్,యాదగిరి,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.








## రైతులకు పాల క్యాన్లు పంపిణీ చేసిన ఆకాష్ రెడ్డి

**చౌటుప్పల్,ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లక్కారం గ్రామానికి చెందిన పాడి రైతులకు అదే గ్రామానికి చెందిన ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తన సొంత నిధులు సుమారు రూ. 25 వేలతో ఐదు లీటర్ల పాల సామర్థ్యం కలిగిన క్యాన్లను పంపిణీ చేశారు. పాల క్యాన్ల ను పంపిణీ చేసిన ఆకాష్ రెడ్డికి పాడి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బిక్షం గౌడ్


**చౌటుప్పల్,ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణంలో శనివారం పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య



సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, మాజీ కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ సర్పంచ్ రమణగోని దీపికా శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, బత్తుల జంగయ్య, పాలకూర్ల జంగయ్య, చినుకని మల్లేశం, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, వనం ధనంజయ, గోశిక పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురం హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్ భావనకు డాక్టరేట్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దేవర కొండ మండలం పడమటిపల్లి తండాకు చెందిన అన్నలూరి భావన ఏ పాత్లావత్ బుజ్జి గిరిజన బాలికలలో ప్రథమంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో హైస్కూల్ బాలికల శిక్షణ, ఆటలలో మెరుగు పరచడంపై డాక్టరేట్ తీసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ ఎల్ బి లక్ష్మీ కాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పీహెచ్ డీ పూర్తి చేశారు. భావన గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డ్ తీసుకొన్నారు. చిన్నతనం



నుండి క్రీడలపై మక్కువ గల భావన స్వయంగా పలు జాతీయ క్రీడలలో పాల్గొనటమే కాకుండా, తన 24సంవత్సరాల సర్వీసులో దాదాపు 50 పైగా విద్యార్థులను జాతీయ క్రీడలకు, 1000కి పైగా విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపి ప్రోత్సహించారు. తను డాక్టరేట్ పూర్తి చేయటంలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ, మిఠాయిల పంపిణీ

**చౌటుప్పల్,ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అక్కడి ప్రజలు బిజెపి ని భారీ మెజార్టీతో గెలిపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చౌటుప్పల్ పట్టణంలో శనివారం ఆ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఢిల్లీలో అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం



కట్టారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు.

పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, పార్టీ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, మాజీ కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ సర్పంచ్ రమణ గోని దీపికా శంకర్, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, బత్తుల జంగయ్య, పాలకూర జంగయ్య, చినుకని మల్లేశం, పిల్ల బుచ్చయ్య, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, వనం ధనంజయ, గోషిక పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు టై-బెల్ట్‌లను పంపిణీ చేసిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**భువనగిరి, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి పట్టణ 23వ వార్డు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జన హృదయ నేత భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాచ్, లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే టై బెల్ట్ బ్యాచ్‌లను ధరించాలని ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది బోయవాడ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మేము కౌన్సిలర్ గా గెల్పొందినప్పటి నుండి అనేక రకమైన మౌలిక వసతులను "ప్రొజెక్టర్ డిజిటల్ క్లాస్ రూమ్ లను,విద్యార్థిని-విద్యార్థులకు మోడల్ వాష్ రూమ్స్, మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే వండే విధంగా వంటగదిని,విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వాష్ బేషన్స్, వాటర్ ఫిల్టర్ భువనగిరి పురపాలక సంఘం ద్వారా మరియు ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ ద్వారా కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగింది.

కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ పరమైన మరియు ప్రభుత్వ పరమైన ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన 23వ వార్డు ఇందిరానగర్ నుండి ప్రతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ 23వ వార్డు అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని వార్డులోని ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుంటూ అట్టి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని అన్నారు.

రానున్న రోజుల్లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉన్నతమైన పదవులను అలంకరించాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అనిల్ కుమార్ రెడ్డి గారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.

ఈకార్యక్రమంలో దాతబీ- బండారి శివకుమార్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు రవి వర్ధన్ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు సీనియర్ నాయకులు బండారు అశోక్ వర్ధన్ తోట మహేందర్ నువ్వుల రాజు కసర బోయిన సాయి బర్రె క్రాంతి బాబు భరత్ రేవంత్ సాయి గ్యాస్ చిన్న, వార్డు మహిళలు వద్దిగళ్ల ఉపేంద్ర చిట్టి సరోజ రాధిక మంజుల లావణ్య దీపా లక్ష్మి మనోహర సుజాత తదితరులు పాల్గొనడం జరిగింది.

## రెడ్డి సామాజిక వర్గానికి తీన్మార్ మల్లన్న క్షమాపణ చెప్పాలి

### చౌటుప్పల్‌లో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దహనం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** రెడ్డి సామాజిక వర్గంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం చౌటుప్పల్ పట్టణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో తరతరాలుగా శాంతియుత వాతావరణంలో అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమని అన్నారు. గ్రామాల్లో కులాలకు అతీతంగా వరుసలు పెట్టి పిలుచుకునే సంప్రదాయం రెడ్డిలకు ఉందన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రెడ్డిలు తెలంగాణ వాసులు కాదని అన్న మాటలపై రెడ్డి సంఘం నాయకులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు.

అనేక సామాజిక ఉద్యమాలకు రెడ్డి లే నాయకత్వం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అన్ని వర్గాలతో కలిసి నాటి నిజాం పై పోరాడిన చరిత్ర రెడ్డి సామాజిక వర్గ నాయకులకు ఉందని అన్నారు. సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని, రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై పోలీసులు కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిగా ఆదర్శంగా ఉండాల్సిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రజా ప్రతినిధి వ్యవస్థకే మచ్చ తెచ్చిన వ్యక్తి అని ఆరోపించారు.



అన్ని వర్గాల ప్రజలతో గెలిచిన తీన్మార్ మల్లన్న తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలని డిమాండ్ చేశారు.

తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్ రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, యానాల రాజశేఖర్ రెడ్డి, పిసాటి రవికాంత్ రెడ్డి, బోరెం వెంకట్ రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి, ఒక్క విక్రంరెడ్డి, ఆర్జాల అంజిరెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్ రెడ్డి, సుర్కంటి భగవంతరెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, నారెడ్డి రాజారెడ్డి, భీమిడి బాల్ రెడ్డి, కొంతం సీతారాంరెడ్డి, రమణారెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, ఎడ్ల నవీన్ రెడ్డి, చిమ్ముల కృష్ణారెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎనగండి తండాలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

### - ఎన్నికల ఇంచార్జ్ బత్తుల విప్లవ్

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని ఏనగండి తండాలో ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని గ్రామ ఎన్నికల ఇంచార్జ్ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు.

ఎనగండి తండాను మరో ఎన్నికల ఇంచార్జ్ ఇప్ప వెంకటేష్ తో కలిసి విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం గ్రామాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం



ఎనగంటితండా గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి స్థితిగతులను, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహారం ఇస్తున్నారా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలల కు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు తోర్పు నూరి రవి గౌడ్, మలిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ప్రజలకు వివరించాలి

### కాంగ్రెస్ నాయకులు గొడుగు శ్రీనివాస్ గౌడ్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** ప్రతి కార్యకర్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో గెలిపి దేయంగా పనిచేయాలని కాంగ్రెస్ నాయకులు మందులగూడెం ఎన్నికల ఇన్చార్జి ఉడుగు శ్రీనివాస్ గౌడ్ అన్నారు శనివారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం..... తూర్పు గూడెం సింగరాయ చెరువు, మందోల గూడెం లో నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అదే విధంగా ప్రజలకు లబ్ధిదారులకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి పదవులను కైవసం చేసుకునే విధంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందోల్లగూడెం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పొడుగు శ్రీనివాస్ గౌడ్ చింతల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్ల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సప్పిడి దామోదర్ రెడ్డి, నల్లా గోవర్ధన్ రెడ్డి శంకరయ్య దేవి రెడ్డి ఇతర కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సాగునీటి సాధనకు రైతులంతా కలిసి రావాలి : శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 8 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పరిసర ప్రాంత గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న సాగు తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో అన్ని గ్రామాల రైతుల స్వచ్ఛందంగా పాల్గొనాలని జలసాధన సమితి నాయకులు, అల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. జలసాధన సమితి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రాంతములో నీటి ఎద్దడిని నివారించి, సస్యశ్యామలం చేయుటకు కృషి చేస్తున్న కంచరకుంట్ల వెంకట్




రెడ్డి, పన్నాల ప్రతాపరెడ్డిలు మాట్లాడుతూ జలసాధన సమితి ఉద్యమంలో చురుకుగా పనిచేస్తున్న మెట్టు సుదర్శన్ రెడ్డి, గోపి సుధాకర్, బూడిద జగన్ మోహన్ రెడ్డి తదితర నాయకులు నీటి లభ్యత గురించి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు వెలమ కృష్ణారెడ్డి, కందకట్ల నర్సిరెడ్డి, గ్రామ ప్రజలు, మాజీ సర్పంచులు, మహిళలు సాగునీటి సాధన ఉద్యమానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.



## త్రిబాణధారి బార్భరిక్
# నీవల్లే సాంగ్

ఈ మధ్యకాలంలో యూనిక్ కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమాలు ఆడియెన్స్ మెప్పు పొందుతున్నాయి. నయా దర్శకనిర్మాతల థాట్స్, ప్రెజెంటేషన్ నేటితరం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతోంది. ఇదే బాటలో 'త్రిబాణధారి బార్భరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతోన్నారు దర్శకుడు మోహన్ శ్రీవత్స. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్భరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ పెంచగా.. తాజాగా నీవల్లే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు రఘురాం అందించిన లిరిక్స్, సిద్ శ్రీరామ్ సింగింగ్ మేజర్ హైలైట్ అయ్యాయి. సాంగ్ లో కనిపిస్తున్న సీన్స్ యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ సాంగ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్-ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణ కానుందని మేకర్స్ అంటున్నారు.

## అఖండ 2: తాండవంలో ఆది పినిశెట్టి



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఆది పినిశెట్టి తన కెరీర్‌లో ఒక ఎక్సయిటింగ్ చాపర్ట్ ని మార్క్ చేస్తూ, ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రను పోషించబోతున్నారు. సరైనోడు సినిమాలో ఆదిని ఇంటెన్స్ పాత్రలో చూపించిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో ఆయన కలిసి చేస్తున్న రెండవ సినిమా ఇది. అన్ని పాత్రలకు గొప్ప ప్రాముఖ్యత ఇవ్వడంలో పేరుపొందిన బోయపాటి, ఆది పాత్రను ఫెరోషియస్ గా రూపొందించారు, ఇది తన కెరీర్‌లో మోస్ట్ ఇంపాక్ట్ పాత్రలలో ఒకటిగా నిలుస్తుంది. ఆది ఈ మూవీలో కొత్త లుక్ లో కనిపించనున్నారు. బాలకృష్ణ, ఆది మధ్య జరిగే పేస్ అఫ్ అభిమానులకు ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లింగ్ విజువల్ ఫీస్ట్ అందించబోతోంది. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ అన్నపూర్ణ 7 ఎకర్స్ లో ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ నిర్మించిన గ్రాండ్ సెట్‌లో జరిగుతోంది, అక్కడ బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సీక్వెన్స్‌ను రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ పర్యవేక్షిస్తున్నారు. బాలకృష్ణ, ఆది పినిశెట్టి ఇద్దరూ ఈ యాక్షన్-ప్యాక్డ్ షూట్‌లో పాల్గొంటున్నారు, వారి పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను తమ సీట్ల ఎడ్జ్ లో ఉంచుతాయి. ఈ సన్నివేశం సినిమాలోని మెయిన్ హైలైట్లలో ఒకటిగా ఉండనుంది.



## 'శంబాల' స్వాసిక
# ఫస్ట్ లుక్

లబ్బర్ పందు, పొరింజు మరియం జోస్, సత్తై, అయలుం నానుమ్ తమ్మిల్, ఇష్క్, శుభరాత్రి, వాసంతి, ఆరాట్టు, సీబీఐ 5, కుమారి మొదలైన తమిళ, మలయాళ భాషల్లో నటించి స్వాసిక మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. ఎన్నో కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌లను తన ఖాతాలో వేసుకున్న స్వాసిక ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఆది సాయి కుమార్ హీరోగా సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ 'శంబాల ఏ మిస్టిక్ వరల్డ్'లో స్వాసిక హీరోయిన్‌గా నటించారు. శంబాల సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తుండగా.. యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఇక శరవేగంగా షూటింగ్ నిర్వహిస్తున్న చిత్రయూనిట్ ప్రస్తుతం ఓ అప్డేట్ ఇచ్చింది. వసంత పాత్రలో స్వాసిక శంబాల చిత్రంలో కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఎరుపు రంగు చీరలో స్వాసిక కనిపించిన తీరు.. ఆమె చూపులు, చుట్టూ ఉన్న వాతావరణం, ఆ పక్షి, దిష్టిబొమ్మ ఇలా అన్నింటినీ చూస్తుంటే సినిమా మీద మరింత ఆసక్తి పెరిగేలా ఉంది. ప్రస్తుతం స్వాసిక సూర్య 45వ చిత్రంలో నటిస్తున్నారు. నితిన్ హీరోగా వస్తున్న తమ్ముడు చిత్రంలోనూ ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. శంబాల చిత్రం ఓ సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది.

## తెలుగులో హారిసన్ ఫోర్డ్ క్లాసిక్ మార్వెల్



థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్ ఫుల్ ఫైట్‌లతో కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రం ఫిబ్రవరి 14న విడుదల కానుంది, ఇది ఎమ్‌సియు యొక్క ఆరవ భాగం. లెజెండరీ నటుడు హారిసన్ ఫోర్డ్ పోషించిన రెడ్ హల్క్ పాత్రను పరిచయం చేయడంతో ఈ చిత్రం ఏమి ఈసారి ఏమి చెప్పూపబోతుందో చూడటానికి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల అవుతుంది. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రీకరణ సమయంలో ఎమ్‌సియులోకి (మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్) అడుగుపెడుతున్నప్పుడు తన అనుభవాన్ని పంచుకుంటూ, ఫోర్డ్ తన పాత్ర యొక్క పవర్ ఫుల్ డైనమిక్స్‌తో పాటు రాజకీయ కుట్రలో మునిగిపోవడం గురించి చెప్పాడు. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ హై స్టేక్స్ యాక్షన్‌ను ఆకర్షణీయమైన కథనంతో ఎలా మిళితం చేస్తుందో ఆయన హైలైట్ చేస్తూ, "అవును, దీనికి చాలా పొలిటికల్ థ్రిల్లర్ అంశం ఉంది కొన్ని అద్భుతమైన విషయాలు లు ఉన్నాయి, బలమైన భావోద్వేగ పాత్ర కథ కూడా ఉంది అన్నారు.



# తల లిరికల్ సాంగ్

అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన సినిమా తల. రీసెంట్ గా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదలైన ఈ మూవీ తమిళ్, తెలుగు ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. చూసిన వాళ్లంతా సూపర్బ్ అని మెచ్చుకుంటున్నారు. రణం తర్వాత అంతకు మించిన బ్లాక్ బస్టర్ ను అందుకోబోతున్నాడు అమ్మ రాజశేఖర్ అనే టాక్ కూడా వినిపిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'ప్రేమ కుట్టిందంటే' అనే లిరికల్ వీడియో సాంగ్ ను విడుదల చేశారు. పాట వినగానే ఇమ్మీడియెట్ గా కనెక్ట్ అయిపోయేలా ఉంది. బిగ్ బాస్ ఫేమ్ ఎనర్జిటిక్ సింగర్ భోలే షావలీ పాడిన ఈ గీతాన్ని మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ రాశాడు. విశేషం ఏంటంటే.. ఈ పాటను తమిళ్ లో మల్టీ టాలెంటెడ్ లెజెండరీ పర్సనాలిటీ టి రాజేందర్ పాడారు. ఇలాంటి హుషారైన గీతాలకు టి. రాజేందర్ పెట్టింది పేరు. అందుకే ఈ పాట తమిళ్ లోనూ ఊపేస్తోంది. ప్రధానంగా ఈ పాటను కమెడియన్ ముక్కు అవినాష్ పై చిత్రీకరించారు. ప్రేమలో పడితే ఎదురయ్యే సమస్యలు, కష్టాలు ఎలా ఉంటాయో అతను వివరిస్తున్నట్టుగా ఉంది సాహిత్యం. రణం చిత్రంలో అలీపై చిత్రీకరించిన 'నమ్మొద్దు నమ్మొద్దూ ఆడవాళ్లను నమ్మొద్దూ' అనే పాట ఎంత పెద్ద హిట్ అయిందో అంతకు మించిన హిట్ అయ్యే పాటలా ఉంది. ఈ చిత్రాన్ని ఈ నెల 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నారు.

## ఓటీటీలో "రజాకార్"

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాట సత్యనారాయణ దరకత్వం వహించారు. 1940 దశకంలో రజాకార్లు సాగించిన అకృత్యాలకు తెరరూపమిచ్చిందీ మూవీ. గతేడాది మార్చి 15న థియేటర్స్ లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రతి రివ్యూలోనూ సినిమా మేకింగ్ , సీన్స్ బాగున్నాయంటూ విశ్లేషకులు అప్రిషియేట్ చేశారు.



థియేట్రికల్ రిలీజ్ అయిన పది నెలల తర్వాత రజాకార్ మూవీ ఓటీటీలోకి వచ్చింది. గత నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న రజాకార్ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. స్టార్ హీరోలతో పోటీ పడుతూ ఈ సినిమా నెం.1 ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ మినిట్స్ ప్లస్ వ్యూయర్ షిప్ అందుకుని దూసుకెళుతోంది. రజాకార్ వ్యవస్థను నేపథ్యంగా ఎంచుకుని కథే హీరోగా దర్శకుడు యాట సత్యనారాయణ ఈ సినిమాను రూపొందించారు. ఆద్యంతం ఆకట్టుకునేలా రజాకార్ సినిమాను దర్శకుడు యాట సత్యనారాయణ తెరకెక్కించిన తీరు సాధారణ ప్రేక్షకుల నుంచి సినీ ప్రముఖుల దాకా అందరి ప్రశంసలు అందుకుంటోంది.

## 'మజాకా' లాంటి అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్‌తో రీఎంట్రీ -అన్షు

**పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అన్షు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

### మీ పూర్తి పేరు అన్షు అంబానీ నా?

అంబానీ అనేది చాలా పాపులర్ సర్ నేమ్. అయితే నా ఇంటిపేరు అది కాదు. అసలు అంబానీ అనే పేరు నాకు ఎలా వచ్చిందో కూడా తెలీదు. నా వికిపీడియాలో కూడా అదే పేరు వుంది. అక్కడ ఎలా మార్చాలో కూడా తెలీదు. మీలాంటి వారు ఎవరైనా హెల్ప్ చేస్తే బావుంటుంది.(నవ్వుతూ) నా పేరు అన్షు. నాకు ఇంటి పేరు వుంది కానీ ఆ పేరు ఎక్కడ వాడలేదు. నేను సచిన్ సాగర్ ని పెళ్లి చేసుకున్నాను. ఇప్పుడు అన్షు సాగర్. అయితే సింపుల్ అండ్ స్వీట్ గా అన్షు ని పిలిస్తే హ్యాపీగా ఫీలౌతాను.

### రెండు మూడు సినిమాల తర్వాత మళ్ళీ తెరపై కనిపించకపోవడానికి కారణం?

నేను 15 ఏళ్లకే ఇండస్ట్రీలో వచ్చేశాను. అప్పటికి అంత ఎమోషనల్ మెచ్యూరిటీ లేదు. ఒకవేళ మన్మధుడు నా 25 ఏళ్ల వయసులో చేసి వుంటే సినిమాల్లోనే కొనసాగడానికి అలోచించేదాన్ని. అప్పటికి నా చదువు కూడా పూర్తి కాలేదు. లండన్ వెళ్ళిపోయాను. కాలేజ్ పూర్తి చేసి మాస్టర్స్ చేశాను. సైకాలజిస్ట్ అయ్యాను. సొంతగా క్లీనిక్ పెట్టాను. 24 ఏళ్లకి పెళ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. ఇది బ్యూటీఫుల్ జర్నీ. మళ్ళీ సినిమాల్లో చేయాలని వుండేది. మన్మధుడు రీ రిలీజ్ కి వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా గొప్ప కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇంట్లో వారి సపోర్ట్‌తో మళ్ళీ ఈ సినిమాతో తెరపైకి రావడం ఆనందంగా వుంది. ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఇప్పుడు చాలా మంది ఫిల్మ్ మేకర్స్ క్యారెక్టర్స్ కోసం సంప్రదిస్తున్నారు. ఇందులో చాలా మదర్ రోల్స్ వున్నాయి. అయితే కేవలం ఒకే తరహ పాత్రలు చేయాలని లేదు. ఈ సినిమా రిలీజ్ తర్వాత దర్శక నిర్మాతలు మరిన్ని వైవిధ్యమైన పాత్రల కోసం అప్రోచ్ అవుతారనే నమ్మకం వుంది.

### మీ రీఎంట్రీ కోసం ఈ కథని సెలెక్ట్ చేసుకోవడానికి కారణం?

మజాకా లవ్లీ స్టోరీ. నాకు చాలా నచ్చింది. ప్రసన్న గారు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. నవ్వుతూనే వున్నాను. నా క్యారెక్టర్ కు చాలా ఇంపార్టెన్స్ వుంది. చాలా హెవీ రోల్. 23 ఏళ్ల తర్వాత నేను మళ్ళీ తెరపై కనిపిస్తున్న ఈ సినిమా అందరిని అలరిస్తుందని, నా పెర్ఫార్మెన్స్‌ని అందరూ ఇష్టపడతారనే నమ్మకం వుంది.

### 20 ఏళ్ల తర్వాత మళ్ళీ సెట్స్ లోకి రావడం ఎలా అనిపించింది?

చాలా నెర్వస్ ఫీలయ్యాను. న్యూ కమ్మర్ లానే అనిపించింది. అయితే టీంలో అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. రెండు రోజులు తర్వాత అంతా కుదురుకుంది.

### ఇందులో ఛాలెంజ్ గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి?

తెలుగు లాంగ్వేజ్. తెలుగు పాఠాలు నేర్చుకున్నాను. తెలుగు టీచర్ సురేఖ గారు చాలా ఓపికగా తెలుగు నేర్పించారు. చాలా హెూం వర్క్ చేశాను. నేను బ్రిటిష్ ఇండియన్ ని. ఇప్పటికీ లండన్ లోనే ఉంటున్నాను. తెలుగు మాట్లాడటానికి నా వంతు ప్రయత్నం చేశాను. అది మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

### మజాకాలో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?

నా క్యారెక్టర్ పేరు యశోద. తను హెడ్ స్ట్రాంగ్ స్టబన్ విమెన్. తనకి ఎమోషనల్ పెయిన్ వుంటుంది. అది ఆ పాత్రలో కనిపిస్తుంది. యశోద పాత్రలో లీనం కావడానికి నా వంతు ప్రయత్నం చేశాను.

### డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కినతో వర్క్ చేయడం ఎలా ఎలా అనిపించింది?

త్రినాథ్ లవ్లీ డైరెక్టర్. తనకి ఓర్పు చాలా ఎక్కువ. తనతో వర్క్ చేసినప్పుడు సినిమాకి లాంగ్వేజ్ బారియర్ కాదనిపించింది. తను స్వీట్ పర్సన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది.

### సందీప్ కిషన్, రీతు వర్మతో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా ?

ఉన్నాయి. సందీప్ వెరీ ఫన్నీ అండ్ కూల్. వెరీ నైస్ పర్సన్. రీతు వెరీ స్వీట్ అండ్ గ్రేస్ ఫుల్. మా మధ్య మంచి స్నేహం ఏర్పడింది. మేము కొన్ని బుక్స్ షేర్ చేసుకున్నాం.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**